అభివృద్ధి పనులు ప్రారంభం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్, కమిషనర్ రామలింగం తదితరులు

బోడుప్పల్, జనవరి23: బోడుప్పల్ నగరపాలక సంస్థను అభివృద్ధి పథంలో తీసుకురావడంలో అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. గురువారం నగర పరిధిలోని 1,2,3,4,6 , 7,9,35,26డివిజన్లలో రూ.9.28కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ స్రవంతికిశోర్‌గౌడ్,స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, స్థానిక కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి. బీఆర్ఎస్ నాయకులు రవిగౌడ్, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

సర్వే అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, జనవరి 23: ఇంటింటి సర్వేను పారదర్శకంగా చేపట్టాలని కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో చేపడుతున్న ఇంటింటి సర్వేను గురువారం కార్పొరేటర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల సర్వేను పరిశీలించి, పలు సూచనలు చేశారు. సర్వేలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 23: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీలను గురువారం చైర్మన్ ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, పీటీ పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

మేడ్చల్, జనవరి 23 : కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం వివరాలు... మేడ్చల్ మండలం డబిల్‌పూర్ గ్రామానికి చెందిన అశ్విని(24)కి భర్త పిల్లలు ఉన్నారు. ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయాన్ని గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఓ దవాఖానకు తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

నేరాల అదుపునకు ప్రత్యేక చర్యలు

చర్లపల్లి, జనవరి 23: చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలను అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ ఈసీనగర్ హౌసింగ్ సొసైటీకి నూతనంగా ఎన్నుకొబడిన కమిటీ సభ్యులు ఇన్సిపెక్టర్ రవికుమార్, ఎస్సై శేఖర్‌లను కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించిన అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసీనగర్ కాలనీ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, త్యాగరాజు, ఉపాధ్యక్షురాలు పద్మిని, కోశాధికారి కాసుల ఇందిరా, డైరెక్టర్ భిక్షపతి, నాయకులు సత్తిరెడ్డి, ఆనంద్‌రాజుగౌడ్ పాల్గొన్నారు.

బీసీ కులగణన పూర్తయ్యాకే.. స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

బోడుప్పల్, జనవరి23: బీసీ కులగణన 100శాతం పూర్తయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఉస్మానియా యునివర్శిటీ విద్యార్థి జేఏసీ కో కన్వీనర్, బోడుప్పల్ నాయకుడు వర్కల కిశోర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతీదానికి గణాంకాలు ఉన్నాయని బీసీలకు మాత్రమే లెక్కలు లేవని, బీసీలను రాజకీయంగా అణిచివేయబడుతున్నారని అన్నారు. అలాగే 2025లో దేశవ్యాప్తంగా నిర్వహించే జాతిజన గణనలో బీసీ కులగణను చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

దివ్యాంగులు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 23: ఆర్థిక పునరావాస పథకం ద్వారా స్వయం ఉపాధి, పునరావాసం, చేతివృత్తులు, కుటీర పరిశ్రమల ఏర్పాటుకు దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కె.స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. రుణాలకు అర్హులైన దివ్యాంగులు ఈనెల 23వ నుంచి ఫిబ్రవరి 2వ తేదీలోపు HTTPS : TGOBMMS.CGG.GOV.IN ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మేడ్చల్, జనవరి 23 : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం..మునీరాబాద్ గ్రామంలో రాజ్ కమల్ ప్యాలెస్ పక్కన జేబీ హూమ్స్ వెంచర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించారు. మృతి చెందిన వ్యక్తి ఎరుపు చొక్క, నీలం రంగు ప్యాంటు ధరించినట్లు వివరించారు. మృతుడికి సంబంధించిన, మృతికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఎలక్ట్రికల్ షాప్‌లో అగ్నిప్రమాదం

మేడ్చల్, జనవరి 23: మేడ్చల్‌లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. దాదాపు కోటి రూపాయల ఆస్తినష్టం జరిగిన సంఘటన మేడ్చల్ పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుల కథనం ప్రకారం.. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన క్లాసిక్ దాబా వద్ద పోలిక్యాబ్ శానిటేషన్ ఎలక్ట్రికల్ షాప్ ఉంది. ఆషాప్‌లో గురువారం ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మంటలను అదుపులోకికు వచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని దాదాపు రూ.1 కోటి వరకు ఆస్థినష్టం జరిగి ఉంటుందని షాప్ యాజమాన్యం అంచనా వేస్తున్నారు.

కాంగ్రెసొల్లేనా అర్హులు?

- అర్హుల జాబితాలో కాంగ్రెస్ శ్రేణులకే పెద్దపీట
- సభల్లో అధికారులను ప్రజలు నిలదీత
- గందరగోళ ంగా గ్రామ,వార్డు సభలు

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన వార్డు సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్యాయాదవ్‌తో పాటు అధికారులను నిలదీస్తున్న ప్రజలు

ఘట్‌కేసర్, జనవరి 23: ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కాంగ్రెసొల్లకే ఇస్తారా? అర్హులైన ప్రజలకు ఎందుకివ్వరు అంటు ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం జరిగిన ప్రజాపాలన వార్డు సభలో అధికారులు, ప్రజాప్రతినిధులను స్థానిక మహిళలు నిలదీశారు. అర్హులుగా గుర్తించిన వారిలో అందరు కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని, ఒక్క ఇంట్లో ఇద్దరికి ఇచ్చిన అధికారులకు ఇండ్లు లేని పేదలు కనపడటలేదా అని ప్రశ్నించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాల్సిందేనని మహిళలు పట్టుపట్టి చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్‌ను, అధికారులను నిలదీశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వైస్ ఎంపీపీ పలుగుల మాధవరెడ్డి మాట్లాడుతూ ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్‌కు చెందిన వారికే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రకటించినట్లు ఆరోపించారు. పార్టీలకతీతంగా ఇవ్వాల్సిన పథకాలను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ఎలా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఏకపక్షంగా ఎంపిక చేస్తున్నారని, అధికారులు సైతం అమ్ముడుపోయి పార్టీ కార్యకర్తల మాదిరిగా పని చేస్తున్నారని ఆరోపించారు. పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని లేనిచో తీవ్ర స్థాయిలో నిరసనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ సభల్లో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మునిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస గౌడ్, కౌన్సిలర్లు అంజనేయులు గౌడ్, జహంగీర్, వసంత, నర్సింగ్ రావు, నాయకులు ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, సంజీవరెడ్డి, నాగరాజు, మహిళలు, ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

రసాభాసగా గ్రామసభలు

కీసర: నాగారం మున్సిపాల్టీ పరిధిలోని గోధుమకుంట, దమ్మాయిగూడ మున్సిపాలీ యాద్గార్‌పల్లి గ్రామాల్లో ప్రజాపాలన గురువారం గ్రామసభలు రసాభాసగా జరిగాయి. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గందరగోళం జరిగింది. గోధుమకుంటలో 653 రేషన్ కార్డులు దరఖాస్తులు తీసుకుం టే అందులో కేవలం 63మంది పేర్లు రావడంతో గ్రామసభ అంత దద్దరిల్లిపోయింది. ఈ గ్రామసభలో అధికారులను ఆ గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ నేతలు అధికారులను నిలదీశారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కుమార్, ప్రవీన్‌కుమార్ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామా, ఏవో మాధవి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ 7016 దరఖాస్తులు

బోడుప్పల్: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో మూడు రోజులుగా ప్రభుత్వం డివిజన్ల వారీగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలు గురువారం తీవ్ర నిరసనలు, వాగ్వాదాల మధ్య జరిగాయి.గతంలో ఇచ్చిన దరఖాస్తులకు దిక్కులేకుండా పోయిందని, మళ్లీ ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తుదారులు అధికారులను నిలదీస్తు, ప్రజాప్రతినిధుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. 28 డివిజన్లలో రేషన్ కార్డులకు 3730, ఇందిరమ్మ ఇండ్లకు 2458, రైతుభరోసా135, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు 919 ధరఖాస్తు చేసుకోగా మొత్తం 7016 అప్లికేషన్లు అందినట్లు కమిషనర్ రామలింగం తెలిపారు.

మీసేవనా.. ప్రజాపాలననా.. ప్రజలెక్కడికి పోవాలి?

జవహర్‌నగర్: రేషన్ కార్డుల కోసం మీసేవనా... ప్రజాపాలననా... ప్రజలెక్కడికిపోవాలి అంటూ మాజీ మేయర్ మేకల కావ్య అధికారులను ప్రశ్నించింది. జవహర్‌నగర్ కార్పొరేషన్ 15వ డివిజన్‌లో గురువారం ప్రజాపాలనలో భాగంగా వార్డు సభ కార్యక్రమాన్ని కమిషనర్ డాకునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ కావ్య మాట్లాడుతూ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రజా పాలన సర్వే చేసినప్పుడే ప్రజలు వివరాలు పూర్తిగా నమోదు చేశారని, ఎంత మందికి రేషన్ కార్డులు వచ్చాయో ప్రజలు అడుగుతుంటే సమాధానం చెప్పలేక అధికారులే తలలు పట్టుకుంటున్నారని అన్నారు. రేషన్ కార్డుల కోసం మీసేవకు వెళ్లమంటారు, కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్ళమంటారు... ప్రజలు ఎక్కడికి పోవాలో అయోమయంలో ఉన్నారని, అధికారులు సరైన సమాధానం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించకపోవడం దుర్మార్గం

ప్రజాపాలనలో భాగంగా వార్డుసభల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని కార్పొరేటర్ మేక లలితాయాదవ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ 19వ డివిజన్‌లో గురువారం నిర్వహించిన వార్డుసభ కార్యక్రమంలోని ఫ్లెక్సీలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫొటో లేకపోవడం దుర్మార్గమని లలితా యాదవ్ ప్రశ్నించారు. 13నెలల్లో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందంటూ రాజీవ్‌గాంధీనగర్‌కాలనీవాసులు గంధరగోళం సృష్టించారు. అనంతరం పోలీస్ పహారాలో వార్డు సభ నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు.

గోధుమకుంటలో రేషన్‌కార్డుల జాబితాలో మా పేర్లు ఎందుకు రాలేదని అధికారులను నిలదీస్తున్న ప్రజలు

రాజీవ్‌గాంధీనగర్‌లో రేషన్‌కార్డుల్లో మాపేర్లు లేవని అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

కీసర, జనవరి 23: నిరుపేదలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం అని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాల్టీ పరిధిలోని గోధుమకుంట గ్రామానికి చెందిన సామాల అంజిరెడ్డికి గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.పదివేల చెక్కు ను ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ నిర్మాణంతో..

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

విష్ణుపురి ఎక్స్‌టెన్షన్‌లో జరుగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులపై అధికారులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 23: బాక్స్ డ్రైన్‌లను నిర్మించడంతో ముంపు సమస్యకుశాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధి విష్ణుపురి ఎక్స్‌టెన్షన్‌లో జరుగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణపనులను పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే సూచనలు ఇచ్చారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లోని ప్రోబెల్స్ స్కూల్ 50వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రూ.1.5 కోట్లతో బాక్స్ డ్రైన్ నిర్మాణపనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశామని అన్నారు. వెంటనే నిధులు మంజూరు కావడంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. నిధుల కొరతతో వివిధ పనుల్లో జాప్యం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ మహేష్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మురుగేష్, సతీష్, రాములు, రవీందర్, వేణు యాదవ్, శ్రీకాంత్, నాగరాజు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

ఏఎస్‌రావునగర్‌డివిజన్‌లో జరుగుతున్న సర్వేను పరిశీలిస్తున్న సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్

కాప్రా, జనవరి 23: కాప్రా సర్కిల్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముమ్మరంగా జరుగుతోంది. సర్కిల్ పరిధిలోని కాప్రా, ఏఎస్‌రావు నగర్, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం డివిజన్ల పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకోసంమొత్తం41551 దరఖాస్తులు రాగా, గురువారం వరకు 28895 దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి అయిందని, మిగిలిన 12,656 దరఖాస్తుల వెరిఫికేషన్ ఈనెలాఖరులోగా పూర్తి అవుతుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.జగన్ తెలిపారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను త్వరలో జరిగే వార్డు సభల్లో స్వీకరిస్తామని డీసీ తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందగానే వార్డుసభల ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణ వెల్లడిస్తామని అన్నారు.

ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేశాం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 23: ప్రతి కాలనీలో అభివృద్ధి పనులను పూర్తి చేశామని కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు ఈశ్వరి పురి కాలనీలో రూ. 7 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు గురువారం కౌన్సిలర్ శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ వాసులు కౌన్సిలర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత గూడూరు ఆంజనేయులు గౌడ్(అంజన్న), ఉద్దమర్రి మాజీ ఉపసర్పంచ్ నల్ల కృష్ణారెడ్డి, నాయకులు గుండు మధుగౌడ్, జైపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, యాదగిరి, మహిళా నాయకురాలు శైలజ, కాలనీ వాసులు వుంకటేశ్వర్ రెడ్డి, చిన్నస్వామి, విక్రమ్, బాలకృష్ణ, కుమార్, శ్రీరామ్ శర్మ, మురళీకృష్ణ, పాల్గొన్నారు.

నాగారం 7వ వార్డు ఈశ్వరిపురి కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ గూడూరు సబిత

ప్రతి ఒక్కరికి వ్యాయామం తప్పనిసరి

నేరేడ్‌మెట్, జనవరి 23 : విధి నిర్వహణ, రోజు వారీగా ఎదురయ్యే ఒత్తిళ్లను తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరికి దైనందిన జీవితంలో శారీరక వ్యాయామం తప్పనిసరిగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆటల పోటీల్లో నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శివశంకర్ రిలే ఆటలో ద్వితీయస్థానం సాధించాడు. అందుకుగాను గురువారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో శివశంకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ శివశంకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరిస్తున్న సీఐ సందీప్‌కుమార్ తదితరులు

నేడు కరెంట్ సరఫరా బంద్

కీసర, జనవరి 23: అంకిరెడ్డిపల్లి కాదేవి ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ మురళీకృష్ణ తెలిపారు. కాదేవి ఫీడర్ పరిధిలో 11కేవీ మరమ్మతులు ఉన్నందున శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కీసరగుట్ట, అశ్వితకాలేజీ, మిషన్ భగీరథ సర్వీసు, అంకిరెడ్డిపల్లి ఎన్‌క్లేవ్ ఏరియాల్లో విద్యుత్ కోత విధిస్తున్నామన్నారు.

యువతులు అదృశ్యం

శాంతికుమారి, కల్యాణి (ఫైల్)

నేరేడ్‌మెట్, జనవరి 23: యువతులు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సైదులు కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్ జేజే నగర్‌లో నివాసం ఉంటున్న కల్యాణి (21) తన స్నేహితుడి ఇంటికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పివెళ్లింది. ఈ రోజు వరకు ఇంటికి చేరుకోలేదు.కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికినా ఆచూకీ తెలియరాలేదు. కుటుంబ సభ్యులు గురువారం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని చెప్పారు. అదేవిధంగా ఓల్డ్ సఫిల్‌గూడలో నివాసం ఉంటున్న శాంతి కుమారి (20)బట్టల షాపులో పనిచేస్తుంది. ఈనెల 22న ఇంట్లో నుంచి బట్టల షాపుకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఈరోజు వరకు తిరిగి రాలేదు. అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. తల్లిదండ్రులు గురువారం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

వివిధ దూరవిద్య పీజీ కోర్సుల ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 23: ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే వివిధ పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

ఎమ్మెస్సీ ఐఎస్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని ఎమ్మెస్సీ ఐఎస్ కోర్సు బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును వచ్చే నెల 10వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

ఎంబీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్) కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 29లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

పీజీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 28లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో వచ్చే నెల 3 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ ఆడియాలజీ, ఎమ్మెస్సీ స్పీచ్ లాంగ్వేజ్ ప్యాథాలజీ కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000చొప్పున చెల్లించి ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.10,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలోచూసుకోవచ్చన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

మేడ్చల్, జనవరి 23: సంచార పశు అంబులెన్స్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని సంచార పశు అంబులెన్స్ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి డాక్టర్ భగీష్మిశ్ర సూచించారు. మేడ్చల్ మండల కేంద్రంలోని సంచార పశు అంబులెన్స్‌ను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్